


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 25-6-2026 www.prajajyothinews.com పేజీలు : 8

# ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారునికి అందేలా చూడాలి

**రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి, ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ గౌరవ్ ఉప్పల్**

8 లో..

**నల్గొండ జూన్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి ):**
ప్రభుత్వ ప్రాధామ్య పథకాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారునికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి, ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. బుధవారం ఆయననల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి సమీక్షించారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారునికి అందుతున్నది లేనిది తెలుసుకోవడంతోపాటు, అలాగే వివిధ పథకాల అమలులో ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలను



4 లో..

# నల్గొండను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్గొండ జూన్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి ):**
నల్గొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్టానికి ఆదర్శంగా నిలిచే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కోటి 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ మరియు ఆధునికీకరణ పనులకు...



# నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుల నియామకం

- ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుంది
- పార్టీ బలోపేతానికి సీనియర్ల సలహాలు తీసుకోవాలి
- ఓట్ల సవరణపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత

7 లో..

# ఘనంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం

7 లో..

**నల్గొండ జూన్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి ):**
బుధవారం మంత్రి నల్గొండ జిల్లా, కనగల్ మండలం, ధరేవేశిపురం లో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కల్యాణోత్సవం సందర్భంగా దేవాలయం నుండి కల్యాణ మండపం వరకు మంత్రి మేళతాళాలతో ఊరేగింపు గా పట్టు వస్త్రాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు.



# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మర్యాదపరంగా కలవడం

### మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు



**మునుగోడు, జూన్, 24,( ప్రజా జ్యోతి):**మండల అధ్యక్షుని పదవి పొందినందుకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హైదరాబాదులో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ నన్ను రెండవసారి మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. నాపై ఈ బాధ్యతను అత్యంత పట్టుదలతో అంకితభావంతో నిర్వర్తిస్తానని మునుగోడు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతనీకి మరియు పార్టీ కార్యకర్తల సంక్షేమానికి అన్ని విధాలుగా నా వంతు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. మండల అధ్యక్షునిగా పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాకు రెండవసారి అవకాశం ఇవ్వడం జరిగిందని ఇంకా కష్టపడి నిత్యం పార్టీకి కార్యకర్తలకు అందుబాటులో ఉండి అధ్యక్ష బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది.

# సిటీ బస్సులను ప్రారంభించిన మంత్రి

### ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ, ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన నగర ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడమే లక్ష్యంమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ టౌన్ జూన్ 24, (ప్రజా జ్యోతి ):** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ, ఆధునికీకరణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా నల్గొండ నగరంలో ప్రజల రవాణా సౌకర్యాల కోసం ఏర్పాటు చేసిన రెండు సిటీ బస్సులను మంత్రి ప్రారంభించారు. నగర ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ప్రజాపాలన నివేదిక జిల్లా ప్రత్యేక అధికారి గౌరప్పల్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ' సర్ ' ద్వారా తప్పులు లేని పరిపూర్ణమైన ఓటర్ల జాబితాను నమోదు చేయాలి

### - ఆర్డిఓ ఎస్.రమణారెడ్డి - మాస్టర్ ట్రైనర్ల చే బి ఎల్ ఓ లకు శిక్షణ



**మిర్యాలగూడ, జూన్ 24,( ప్రజాజ్యోతి ):**
ఓటర్ జాబితాను ప్రక్షాళన చేసేందుకు ఎన్నికల సంఘం తీసుకువచ్చిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ ) ద్వారా తప్పులు లేని పరిపూర్ణమైన ఓటర్ జాబితా సిద్ధం చేయాలని మిర్యాలగూడ ఆర్డీవో, ఓటర్ నమోదు అధికారి ఎస్ రమణారెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని ఏ ఆర్ సి ఫంక్షన్ హాల్ లో బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ఏజెంట్లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారం ఎన్నికల సంఘం నియమాలను అనుసరించి ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే ఆధారంగా ప్రతి ఓటర్ యొక్క పూర్తి వివరాలను నమోదు చేయాలని కోరారు. 1987 నుండి 2004 మధ్యలో ఓటర్ గా నమోదైన వారు స్వీయ గుర్తింపు కార్డుతో పాటు, తల్లి లేదా తండ్రి యొక్క ఏదైనా ఆధార పత్రాన్ని జతపరచాలని క్షేత్రస్థాయి అధికారులు గుర్తించాలని కోరారు. మాస్టర్ శిక్షకులు బాలు, గుడిపాటి కోటయ్య లు వివరిస్తూ బి ఎల్ వో లు వారి పరిధిలోని ఉన్న అన్ని విషయాలపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి, గణన ఫారాలను ప్రతి ఓటరుకు పంపిణీ చేసి, వారి యొక్క వివరాలను ఈ సి ఐ నెట్ యాప్ నందు నమోదు చేయాలన్నారు. అందుబాటులో లేని వారి వివరాలను ఫామ్ 6 ద్వారా సేకరించాలని, ఇతర ప్రాంతాల ఓటర్కు సంబంధించిన వివరాలను ఫామ్ 8 ద్వారా సేకరించి ఓటరు జాబితాను తయారు చేయాలని, అదేవిధంగా ఓటర్ల నమోదుపై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని పరిపూర్ణమైన ఓటర్ల జాబితాను నమోదు చేయాలని కోరారు. బూత్ లెవెల్ ఏజెంట్లు సూపర్వైజర్లు బిఎల్ఓ లకుసహాయసహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి, తహసిల్దార్ పి. శ్రీనివాస్, నాయబ్ తహసిల్దార్ నాగమణి, సతీష్, ఆర్ ఐ లు కృష్ణయ్య, రామకృష్ణ, పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం రావాలి

### -ప్రైవేటు విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి -ప్రభుత్వ విద్యార్థులకు పుస్తకాలు దుస్తులు ఒకేసారి అందించాలి

### -ఎస్ఎఫ్ఐ యాదాద్రి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, లౌడియా రాజు




**సంస్థాన్ నారాయణపురం, జూన్ 24, (ప్రజాజ్యోతి) :**
రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు కళాశాలల ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి కఠినంగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, లౌడియా రాజులు డిమాండ్ చేశారు. బుధవారం సంస్థ నారాయణపురం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 24వ మహాసభ జిల్లా కమిటీ సభ్యుడు అరవింద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలను ప్రోత్సహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రైవేటు కార్పొరేట్ సంస్థలు పుట్టగొడుగుల వెలుస్తున్నాయని అనుమతులు లేకుండానే నడిపిస్తున్నారని విమర్శించారు. ప్రైవేటు విద్యాసంస్థలు తమ ఇష్టా రీతిన ఫీజులను రకరకాల పేర్లతో వసూలు చేస్తున్నారన్నారు. పాఠశాల ఆవరణలోనే దుస్తులు, పుస్తకాలు, టై బెల్టులు, బస్సు ఫీజు ట్యూషన్ ఫీజు గేమ్స్ ఫీజు అడ్మిషన్ ఫీజు అంటూ రకరకాలుగా డిజిటల్ క్లాసులు ఐఐటి సి బి ఎస్ సి ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారని ధ్వజమెత్తారు. తల్లిదండ్రులు ఫీజులు చెల్లించలేక అప్పుల పాలయితున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను అలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు వాటిని పట్టించుకోకపోవడం వల్లనే ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టారీతిన నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ ప్రైవేటు విద్యాసంస్థలపై ఫీజుల నియంత్రణ చట్టాన్ని ఉపయోగించి కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన జిల్లా కమిటీని 11 మందితో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు దొంతగోని అమరేందర్, మండల నాయకులు వెలిజాల సాయి, జంపాల సాయి, తేజ ఎస్కే గాలి, నాగేశ్వరి, పావని, శిరీష తదితరులు పాల్గొన్నారు.


# అర్హులైన వారికే ప్రభుత్వ పధకాలు అందిస్తామని

### మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం



**నిడమానూరు ,జూన్,24(ప్రజాజ్యోతి):**
అర్హులైన ప్రతి ఒక్కరి ప్రభుత్వ పథకాలు అందిస్తామని నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు.నిడమనూరు మండలంలోని వెంకటాపురం గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాలు పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.అదేవిదంగా ప్రతి ఒక్కరి సొంతింటి కలను నెరవేర్చడమే తమ లక్ష్యమన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని అర్హులైన వారికే అందిస్తామని స్పష్టం చేశారు.అంతకుముందు వెంకటాపురం గ్రామంలో లబ్ధిదారులు కరింగ్ నవీన్, స్వాతి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లను మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం హాజరై ప్రారంభించారు . ఆయన వెంట స్థానిక సర్పంచ్ సింగం రామలింగయ్య, మారుపాక సర్పంచ్ చిత్రం సంతోష్ కుమార్, ఎర్రగూడెం సర్పంచ్ లింగంపల్లి రవి, నిడమనూరు మాజీ ఎక్స్ ఎంపిపి మేరెడ్డి వెంకటరెడ్డి , నిడమనూరు మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ్ విజయ్ కుమార్, బంటువారిగూడెం సర్పంచ్ పూజ రాజు కాంగ్రెస్ నాయకులు మెరుగు శ్రీనివాస్ ముప్పారం మాజీ సర్పంచ్ మెరెడ్డి వెంకటరమణ రెడ్డి, వెంకటాపురం ఉప సర్పంచ్ కుంచం దేవేందర్ , వార్డ్ నెంబర్స్ చిట్టిమల్ల శ్రీనివాస్, చిట్టిమళ్ళ రేణుక సాయి, బొల్లం జానయ్య, కారింగు నరేష్ చిత్రం సోములు, చిత్రం వెంకటయ్య, చిత్రం చంద్రయ్య, చిత్రం శ్రీనివాస్ , గ్రామపెద్దలు ,యువకులు ,తదితరులు ,పాల్గొన్నారు.

## సర్పంచ్ కుమార్తె వివాహానికి హాజరైన ఏఎంసీ చైర్మన్



**పెన్‌పహాడ్, జూన్ 24( ప్రజా జ్యోతి):** మండలంలోని జాల్మాలకుంట తండ సర్పంచ్ భూక్యా జామా నాయక్ కుమార్తె వివాహ వేడుక బుధవారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ తూముల భుజంగ రావు, డైరెక్టర్ ఆర్తి కేశవులు, ఉప సర్పంచ్ నూనావత్ వీరమ్మ, గోవింద్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, కౌన్సిలర్ ఏలుగూరి ఇందిరా వీరయ్యగౌడ్ పాల్గొని వధు వరులను దీవించారు.

## నిర్లక్ష్య డ్రైవింగ్ కు నిండు ప్రాణం బలి





**నిడమనూరు,జూన్ 24 (ప్రజాజ్యోతి) :** నిర్లక్ష్య డ్రైవింగ్ కు నిండు ప్రాణం బలి అయిన సంఘటన నిడమనూరు మండలం బొక్కమంతలపాడు శివారులో బుధవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్లితే నిడమానూరు మండలంలోని ఇండ్లకోటయ్య గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కోటమైసమ్మ గుడి వైపు వెళ్లే దారిలో త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామానికి చెందిన నల్లబోతు సోమయ్య(65) ద్విచక్ర వాహనంపై కోట మైసమ్మ ఆలయం వైపు హైవే దాటుతుండగా వేగంగా ఎదురుగా వచ్చిన టిప్పర్ లారీ ఏపి 16 టిహెచ్ 2167తో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సోమయ్య తలకు తీవ్రమైన గాయంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే సోమయ్య సోదరుడు కృష్ణయ్య హుటాహుటిన సోమయ్యను మిర్యాలగూడ ఈ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా డాక్టర్లు మార్గం మధ్యలోనే సోమయ్య మృతి చెందాడని ధ్రువీకరించారు. ఇంతటి ఘోర ప్రమాదానికి కారణం టిప్పర్ లారీ అతివేగంగా అజాగ్రత్తగా టిప్పర్ వాహనాన్ని నడిపించిన దేశగాని నవీన్ మునగాల మండలం మాధవరం గ్రామానికి చెందిన వ్యక్తిపై మృతుని సోదరుడు నల్లబోతు కృష్ణయ్య ఫిర్యాదు మేరకు నిడమానూరు ఎస్ఐ విజయ్ కేసు నమోదు నిడమనూరు ఎస్సై డి విజయ్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


## పార్వతీపురంలో ఇన్చార్జి ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ



**నిడమానూరు,జూన్ 24(ప్రజాజ్యోతి):** నిడమానూరు మండలంలోని పార్వతీపురం గ్రామాల్లో ఇన్చార్జ్ ఎంపీడీవో ఇమామ్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని పల్లె ప్రకృతి వనం, ఉపాధి హామీ పనులు, నర్సరీని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-ఫోటో ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు**




**మోత్కూరు, జూన్ 24 (ప్రజా జ్యోతి):** డ్రగ్స్ నియంత్రణలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించి ఆరోగ్యకరమైన సమాజం కోసం కృషి చేయాలని మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనాథ్ కోరారు. బుధవారం పౌరపాలిక కార్యాలయం వద్ద డ్రగ్స్ నియంత్రణపై ముగ్గులు వేసి, ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని కోరారు. స్థానిక సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి అలవాటు పడితే జీవితాలు నాశనమైపోతాయని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండి డ్రగ్స్ జోలికి వెళ్లకుండా జాగ్రత్తగా కనిపెట్టాలని సూచించారు. కొందరు డ్రగ్స్ అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆర్పీలు కే రేణుక , సునీత, సుప్రియ, సరిత, ధనలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది, ఎస్ఐ వెంకన్న పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల జోరు




మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లు

జోరందుకుంటున్నాయి. బుధవారం నాటికి విద్యార్థుల నూతన ప్రవేశాలు 105 కు చేరాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అరవిందరాయుడు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధ్యాయుల కృషి ఫలితంగా వంద శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించడంతో తల్లిదండ్రులలో పాఠశాల పట్ల నమ్మకం పెరిగిందని చెప్పారు. భవిష్యత్తులో పాఠశాలలో అడ్మిషన్ల సంఖ్య ఇంకా పెరగడానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న, ఉపాధ్యాయులు రాంప్రసాద్, రామకృష్ణ, ప్రవీణ్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించాలంటూ

**కమిషనర్ కు బిఆర్ఎస్ నాయకుల వినతి**



**మిర్యాలగూడ,జూన్ 24,( ప్రజాజ్యోతి ):** మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తుల కారణంగా తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిర్యాలగూడ పట్టణ ప్రజలకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని బుధవారం బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి ఇలియాస్ ఖాన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ శ్రీజ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని 48 వార్డుల ప్రజలు తీవ్రమైన తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. గత 10 రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు . ప్రస్తుతం పైప్‌లైన్ మరమ్మతు పనులు ఎప్పుడుపూర్తవుతాయో, నీటి సరఫరా ఎప్పుడు పునరుద్ధరించబడుతుందో స్పష్టత లేకపోవడం ప్రజల ఆందోళనను మరింత పెంచుతోందన్నారు .ఈ నేపథ్యంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, సాధ్యమైనంత త్వరగా నీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నామ న్నారు . సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని కోరుతు న్నామన్నారు .ఈ అంశం పై మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి కి వినతిపత్రం సమర్పించి, ప్రజల ఇబ్బందులను వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడంజరిగిందన్నారు .ప్రజల సంక్షేమం దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనిబి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో పెద్ది శ్రీనివాస్ గౌడ్, గడ్డం దీపిక,తిరుమలగిరి వజ్రం,అంజిబాబు,వడ్డేపల్లి శ్రీనివాస్,లావురి సుధాకర్, జన్నపాల కిరణ్, తిరంశెట్టి కోటేశ్వర రావు, పునాటి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## తుంగతుర్తి నూతన ఎంపీడీవో చలపతిని కలిసిన సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బికోజి



**తుంగతుర్తి, జూన్ 24,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సిహెచ్ చలపతి బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల ఫోరం అధ్యక్షులు బికోజి, తుంగతుర్తి సర్పంచ్ సాయిబాబా, అన్నారం సర్పంచ్ శ్రీనివాస్, కరుణాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సన్మానించి పూలే బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో చలపతి మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి సర్పంచ్ సహకరించి అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే బంగారు భవిష్యత్తు

**- ఇబ్రహీంపేట అక్షరాభ్యాస మహోత్సవంలో ప్రముఖుల పిలుపు**

**హాలియా,జూన్24(ప్రజా జ్యోతి) :** చిన్నారులను ఆకర్షించేలా ఆటపాటలతో కూడిన విద్యాబోధన సాధించినప్పుడే వారికి చదువుపై మక్కువ పెరుగుతుందని ఎంఈఓ రామచంద్రయ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇబ్రహీంపేటలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వేడుకలో పాల్గొని చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని వివరించారు. చిన్ననాటి నుంచే విద్యార్థులకు పాఠశాల వాతావరణంపై సానుకూల దృక్పథం కలగాలని ఉపాధ్యాయులకు సూచించారు. అక్షరాభ్యాస మహోత్సవంలో ఉప సర్పంచ్ సర్వర్,మాజీ మార్కెట్ డైరెక్టర్ అక్బర్ ఖాన్,చాపల



శ్రీనివాస్,ప్రముఖ కబడ్డీ క్రీడాకారుడు మహమ్మద్ అన్వర్ ఖాన్,వార్డు సభ్యులు అనుముల రాణి,దేరంగుల లక్ష్మమ్మ,చిత్రం సైదమ్మ,అంజాద్ ఖాన్ తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

# పేద గిరిజన యువతి వివాహానికి 50 కిలోల బియ్యం అందజేత

**వెంకంభావి తండా మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్**

**పి టి ఎన్ సేవా ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్**

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 24, ( ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండలం కడీలబావి తండాకు చెందిన నిరుపేద గిరిజనుడు కాట్రోతు రాజు జ్యోతి దంపతుల కూతురు రాజేశ్వరి పెళ్లికి వెంకంభావి తండా మాజీ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్ శోభ దంపతులు, పిటిఎన్ సేవా ట్రస్టు చైర్మన్ పానుగోతు తరుణ్ లు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పానుగోటు ఆకాష్, కడీలభావి తండా టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాట్రోతు చిన్న, నాయకులు కాట్రోత్ రాము, నర్రా వెంకన్న, చిలువేరు పోచయ్య, బాకారం నరసింహ, మల్లేపల్లి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**నల్గొండ జూన్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి ):** నల్గొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కోటి 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ మరియు ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు.అంతేకాక 2 సిటీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పట్టణంలోని మహిళలు షాపింగ్, ఇతర అవసరాల కోసం రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సిటీ బస్సు సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే మెడికల్ కాలేజ్ విద్యార్థులు ఆస్పత్రికి చేరుకోవడానికి ఆటోలపై ఆధారపడాల్సి వచ్చేదని, ఇకపై వారు సిటీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని చెప్పారు. సిటీ బస్సు సర్వీసులు చెరువుగట్టు – ఎస్ఎల్బీసీ మార్గంతో పాటు ధరవేశి పురం నుంచి దుప్పలపల్లి వరకు నడిచేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. నల్గొండకు అదనంగా 30 బస్సులు కేటాయించడం జరిగిందని, 56 మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎస్ఎల్బీసీ వద్ద పెట్రోల్ పంపు, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్, రెస్టారెంట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. బస్టాండ్ విస్తరణలో భాగంగా కొత్త కౌంటర్లు, వెయిటింగ్ గార్డెన్, బాత్రూములు, టాయిలెట్లు, ఆధునిక ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పనుల కోసం అదనంగా రూ.5 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. పట్టణ అభివృద్ధికి రూ.83 కోట్ల రూపాయలతో తాగునీటి శుద్ధి (వాటర్ ఫిల్టర్) వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్ది మోడల్ సిటీగా రూపొందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కురిసిషా ఖాన్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక ఆర్థిక శాఖ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి,కార్పొరేటర్ కవిత, రమేష్, లైజన్ ఆఫీసర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాయిదా మీరిన ఎల్టి రుణాలు చెల్లించాలి

**జాయింట్ రిజిస్ట్రార్ మైఖేల్ బోస్**



**మునగాల, జూన్ 24 (ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు హెడ్ ఆఫీస్ జాయింట్ రిజిస్ట్రార్/ఓఎస్డీ మైఖేల్ బోస్ వాయిదా మీరిన ఎల్టి రుణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బకాయిలు ఉన్న రైతులతో సమావేశమై మాట్లాడారు. రుణాల వాయిదాలను సకాలంలో చెల్లించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుని, అవసరమైతే భూములను వేలం వేసి బకాయిలను రికవరీ చేస్తామని హెచ్చరించారు.సంఘ చైర్మన్ తొగరు సీతారాములు మాట్లాడుతూ, సంఘ పరిధిలో సుమారు 55 మంది రైతుల వద్ద నుంచి రూ.2 కోట్ల వరకు బకాయిలు వసూలు కావాల్సి ఉందన్నారు. రైతులు తమ వాయిదా మీరిన రుణాలను వెంటనే చెల్లించి సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్, కార్యదర్శి, బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్, సంఘ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

**- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి**

**హాలియా,జూన్24(సాక్ష్యం):** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 3,5,7 వార్డులలో ఇందిరమ్మ ఒడ్ల నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ కార్యక్రమం ర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బ్ధిదారులతో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ఎందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు గృహ వసతి కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సురక్షితమైన శాశ్వత నివాసాన్ని ందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల నిజం కాబోతుందని హర్షం వ్యక్తం చేశారు. ర్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు ెంకటరెడ్డి, కౌన్సిలర్ల సలహాదారులు నకిరేకంటి సైదులు,చిట్టిప్రోలు కరుణ సాగర్, మజహర్ మొహినుద్దీన్,మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్, కొమ్మనబోయిన చంద్రశేఖర్,షేక్ అన్వరుద్దీన్,నేర్మటి వెంకట్ రెడ్డి, జానయ్య లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ, జూన్ 24,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని ఉమామహేశ్వర స్వామి దేవస్థానం 8వ వార్షికోత్సవ సందర్భంగా బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కోరారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయానికి పెద్దఎత్తున భక్తులు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ



**భూదాన్ పోచంపల్లి, జూన్ 24(ప్రజాజ్యోతి):**
మండలంలోని శ్రీ రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2025 కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటర్ల వివరాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ కదారి నర్సిరెడ్డి, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు వియ్యాల భిక్షమయ్య, కోటయ్య, వివిధ రాజకీయ పార్టీల మండల, పట్టణ శాఖల నాయకులు, సర్పంచులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**ఆలేరు జూన్ 24 (ప్రజా జ్యోతి ):**
ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలేరు యందు యాంటీ డ్రగ్స్ డే నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ శ్రీ పూజారి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అలా ఉంటేనే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు అని విద్యార్థులకు తెలియజేసినాడు.. ఈనాడు సమాజంలో యువతను గంజాయి, మద్యము, డ్రగ్స్ శక్తిహీనులను చేస్తుంది. కాబట్టి విద్యార్థులంతా ఇలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరినాడు.. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీ రవీందర్ గారు, అంతయ్య, జితేందర్ రెడ్డి, రాములు, పరుశరాములు, వెంకటరమణ, అబ్బాస్ , జూకంటి వెంకటేశ్వర్లు, గారలు పాల్గొని డ్రగ్స్ పైన విద్యార్థులకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికార సమరభేరి కరపత్రాల ఆవిష్కరణ



**భూదాన్ పోచంపల్లి, జూన్ 24 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) ఆధ్వర్యంలో జూలై 5న భువనగిరిలో నిర్వహించనున్న బీసీ రాష్ట్ర స్థాయి మహాసభకు సంబంధించిన కరపత్రాలను భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం, సామాజిక న్యాయం సాధనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సాయంత్రం 4:30 గంటలకు జరిగే మహాసభకు బీసీ ఉద్యమ సైనికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పిట్టల శంకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ్ గౌడ్, నాయకులు శాలిని, సౌభాగ్య, వజన, కోట్ల వాసుదేవ్, పిట్టల సుశీల, అంజన్ కుమార్ యాదవ్, ముద్దం సత్యం, చింతకింది రమేష్, జోగు శ్రీనివాస్, మైసగోని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# కన్నుల పండుగగా రేణుక ఎలమ్మ - జమదగ్ని మహాముని కళ్యాణోత్సవం

**అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన... మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**భక్తి పారవశ్యంలో మునిగిపోయిన ధర్వేశిపురం గ్రామం-అమ్మవారి ఆశీస్సుల కోసం పోటెత్తిన భక్తులు**



**కనగల్ జూన్ 24,(ప్రజా జ్యోతి ):**
కనగల్ మండలం దర్వేశిపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎలమ్మ -- జమదగ్ని మహామునిల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం అమ్మవారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా దేవాలయం నుండి కళ్యాణ మండపం వరకు మేళతాళాల నడుమ పట్టు వస్త్రాలను తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ--జమదగ్ని మహర్షి కళ్యాణోత్సవంలో మంత్రి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తజనాలతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్, ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ బు ముత్తయ్య, గోపాల్ రెడ్డి,యాదగిరి, ధర్వేశిపురం గ్రామ సర్పంచ్ రాయల రాజశేఖర్, ఆలయ అర్చకులు మల్లాచారి, శ్రవణ కుమారాచార్యులు, ఉమామహేశ్వరరావు, దామోదర్ రావు, ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది నాగేశ్వరరావు, ఉపేందర్ రెడ్డి, ఆంజనేయులు, నాగరాజు, శ్రీకర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సొంతింటి కల సాకారం.. ఘనంగా ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం



**భూదాన్ పోచంపల్లి, జూన్ 24 (ప్రజాజ్యోతి):**
మున్సిపాలిటీలోని 8వ వార్డులో నూకల శ్రీశైలం--సుజాత దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ఇంటిని ప్రారంభించి గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాల ద్వారా నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరడం సంతోషకరమని అన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ దేవరాయ కుమార్, వార్డు ఆఫీసర్ సుభాష్, కో-ఆప్షన్ సభ్యుడు మద్ది మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, నాయకులు సామల రాజిరెడ్డి, సామల సుధాకర్ రెడ్డి, గంగాదేవి మహేష్, భాను ప్రభాకర్ తదితరులు పాల్గొని గృహ యజమానులను అభినందించారు.

# నీతలరాతను మార్చే అసలైన ఆయుధం... “చదువే”



**భూదాన్ పోచంపల్లి, జూన్ 24 (ప్రజాజ్యోతి):**
ఒక మనిషి జీవితాన్ని, కుటుంబ భవిష్యత్తును, సమాజంలో అతని స్థానాన్ని మార్చగల గొప్ప శక్తి చదువు. పేదరికం, కష్టాలు, అవకాశాల కొరత వంటి ఎన్నో అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి ఉన్నత శిఖరాలను అధిరోహించే మార్గం విద్యేనని విద్యావేత్తలు, మేధావులు పేర్కొంటున్నారు. నేటి పోటీ ప్రపంచంలో ధనం కంటే జ్ఞానానికే ఎక్కువ విలువ ఉంది. చదువుకున్న వ్యక్తి కేవలం ఉద్యోగాన్ని మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని, నాయకత్వ లక్షణాలను, సమాజానికి సేవ చేయాలనే బాధ్యతను కూడా సంపాదిస్తాడు. అందుకే విద్య అనేది ఒక సర్టిఫికెట్ మాత్రమే కాదు, జీవితాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరిస్థితులను సాకుగా చూపకుండా చదువును తమ విజయానికి పునాదిగా మార్చుకోవాలి. చరిత్రలో సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన ఎంతో మంది కేవలం విద్యాబలంతోనే అత్యున్నత పదవులను అధిరోహించి లక్షల మందికి ఆదర్శంగా నిలిచారు. వారి విజయాల వెనుక ఉన్న అసలైన రహస్యం కష్టపడి చదవడమే. ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, అనవసర వ్యసనాలు విద్యార్థుల లక్ష్యాలను దెబ్బతీస్తున్నాయి. అందుకే సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతిరోజూ క్రమశిక్షణతో చదివితే విజయం తప్పక సొంతమవుతుంది. తల్లిదండ్రులు కూడా మార్కుల కోసం ఒత్తిడి చేయకుండా, పిల్లల్లో చదువుపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించే వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉంది. జన్మతో వచ్చిన పరిస్థితులు నీ భవిష్యత్తును నిర్ణయించవు... నీవు సంపాదించిన చదువే నీ తలరాతను రాస్తుంది. చదువుతోనే నీ స్థాయి మారుతుంది. విద్యే జీవితాన్ని వెలిగించే దీపం... దానిని గట్టిగా పట్టుకున్నవారే విజయ శిఖరాలను చేరుకుంటారు మిత్రమా.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**-హుజూర్ నగర్ సి ఐ చరమంద రాజు**



**హుజూర్ నగర్ జూన్ 24 (ప్రజా జ్యోతి):** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పత్రిక కీలకమని హుజూర్ నగర్ సిఐ చరమంద్ రాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వ్యాపారసింగారం గ్రామంలో బొడ్రాయి పండుగను పురస్కరించుకొని శాంతి భద్రత పరిరక్షణకై నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాట్లు పనులను పరిశీలించిన అనంతరం సిఐ చరమందరాజు మాట్లాడుతూ ఉత్సవాల నేపథ్యంలో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రజల రక్షణ నేరాల నియంత్రణకు వ్యూహాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అమర్చడం జరుగుతుందని తెలిపారు గ్రామస్తులు పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇళ్ల నంబర్లు కేటాయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు**




**హుజూర్ నగర్ జూన్ 24 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇళ్ల నంబర్లు కేటాయించిన వారిపై చర్యలు తీసుకోని ప్రభుత్వ భూమిని కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మెరిగా సాయి డిమాండ్ చేశారు. బుధవారం హుజూర్ నగర్ మున్సిపాలిటీ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 1041లో గల ప్రభుత్వ భూమిలో ఎటువంటి రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండానే అక్రమంగా ఇంటి నంబర్లు కేటాయించారని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులు కంచే చేను మేసిన విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ సర్వే నంబర్ 1041లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకుని అక్రమంగా ఇంటి నంబర్లు పొందినట్లు పేర్కొన్నారు. చెన్నగాని నాగమణి (భర్త సైదులు) పేరుతో 20-139/2 ఇంటి నంబరు, 118100 7897 అసెస్మెంట్ నంబరుతో, వెలిదండ వీరారెడ్డి (తండ్రి రంగారెడ్డి) పేరుతో ఇదే ఇంటి నంబరు (20-139/2) మరియు అదే అసెస్మెంట్ నంబరు (118100 7897)తో అక్రమంగా దరఖాస్తు చేసుకుని ఇంటి నంబర్లు పొందారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి యాజమాన్య హక్కులు లేని భూమికి మున్సిపల్ అధికారులు ఇంటి నంబర్లు ఎలా కేటాయించారని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తక్షణమే సదరు ఇంటి నంబర్లను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమగాని రవీందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోకార్యక్రమం విజయవంతం చేయాలి

**డా చంద్రశేఖర్ ఆదేశం**



**పెన్ పహాడ్, జూన్ 24 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని సింగారెడ్డిపాలెంగ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని జిల్లా ఉప ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ గాజుల చంద్రశేఖర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 28వ తేదీ ఆదివారం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమ ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ నూటికి నూరు శాతం పోలియో చుక్కలు అందేలా చూడాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. పల్స్ పోలియో నిర్వహణలో ఎలాంటి అజాగ్రత్త వహించరాదని, క్షేత్రస్థాయిలో మైక్రో యాక్షన్ ప్లాన్ ప్రకారం పనిచేయాలని సూచించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి కోరారు. అనంతరం కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలను, వాటికి సంబంధించిన రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా వ్యాధి నిరోధక కార్యక్రమాల నిర్వహణ, అసంక్రమిత వ్యాధుల (నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్) నివారణ కార్యక్రమానికి సంబంధించిన స్క్రీనింగ్ వివరాలు, ఆన్‌లైన్ ఫాలో-అప్ రికార్డులను తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను నిరంతరం అప్‌డేట్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఫీమేల్ హెల్త్ అసిస్టెంట్లు జయశ్రీ, నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు ఇందిర, నాగలక్ష్మి, నాగమ్మ తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సంతోషిమాత బ్రహ్మోత్సవం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 24(ప్రజాజ్యోతి):** సూర్యాజిల్లా కేంద్రంలో శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రతిష్టించి 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుదవారం దేవాలయంలో బ్రహ్మోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివ రామ కృష్ణ శర్మ,పరిమి శివరామ జగన్నాథ శర్మ, అశోక్ మిశ్రా లు శ్రీ సంతోషిమాత,శ్రీ సత్య సాంబశివుడు,శ్రీ లక్ష్మీ గణపతి,క్షేత్రపాలకఆంజనేయస్వామి,సంతాన నాగదేవత,మానస దేవి మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు అలంకరణలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో సామూహికంగా కుంకుమార్చన పుష్పార్చన,గాజుల పూజ,పసుపు కొమ్ములపూజలు నిర్వహించారు. అనంతరం రుద్ర,లలిత,గణపతి హటరీమాన్ని నిర్వహించి మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .బ్రహ్మోత్సవాలనుపురస్కరిం చుకుని శ్రీ సంతోషిమాత అమ్మవారికి త్రిభువన మహా సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించి భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయగౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త అధ్యక్షులు బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు,సోమ శ్రీశైలం,దేవరశెట్టి సోమయ్య,మహంకాళి ఉపేందర్,నూకముత్యాలమ్మ,బ్రాహ్మ0డ్లపలినాగమణి,మహంకాళి కవిత,బచ్చునీరజ,ఓరుగంటికనకరత్నం,వందనపువెంకటేశ్వర్లు,ల క్ష్మారెడ్డి,దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**హుజూర్ నగర్ సి ఐ చరమంద రాజు**



**హుజూర్ నగర్ జూన్ 24 (ప్రజా జ్యోతి):** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలనీ హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు కోరారు. బుధవారంపట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు మదక ద్రవ్యాల నిర్మూలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ మాదవ ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని కూడా జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాన్సూన్ వ్యాధుల నియంత్రణ, పల్స్ పోలియో, హెచ్‌పివి వ్యాక్సిన్‌లపై అవగాహన

**మండల స్థాయి అధికారులతో**

**అవగాహన కార్యక్రమం నిర్వహించిన డా. పున్న నాగిని**



**పాలకవీడు, జూన్ 24(ప్రజా జ్యోతి ):** పాలకవీడు మండల కేంద్రంలోబుధవారం రోజున మాన్సూన్ సీజన్‌లో వ్యాప్తి చెందే వ్యాధుల నివారణ, పల్స్ పోలియో కార్యక్రమం, బాలికల ఆరోగ్య రక్షణకు ఉద్దేశించిన హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమంపై మండల స్థాయి అధికారుల అవగాహన సమావేశం ఘనంగా నిర్వహించ డం జరిగింది. ఈ సందర్భంగా వైద్య అధికారి డా. పున్న నాగిని మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, అతిసార వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని కోరారు. ఈ నెల 28 వ తేది ఆదివారము నాడు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఇదే సమావేశంలో హెచ్ పి వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ ప్రాముఖ్యతను వివరించారు. బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి వ్యాక్సిన్ ఎంతగానో ఉపయోగపడుతుందని, అర్హులైన బాలికలకు వ్యాక్సిన్ అందేలా విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ లక్ష్మి , ఎంఈఓ కాటయ్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్, సిహెచ్ఓ సల్వాది శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ పల్లి సుజాత, సర్పంచుల పారం అధ్యక్షులు నిమనాయక్,మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. మాన్సూన్ వ్యాధుల నియంత్రణ, పల్స్ పోలియో కార్యక్రమం, హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని సమావేశంలో తీర్మానించారు.

# ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారునికి అందేలా చూడాలి

**రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి, ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ గౌరవ్ ఉప్పల్**






**నల్గొండ జూన్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి ):** ప్రభుత్వ ప్రాధామ్య పథకాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారునికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి, ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. బుధవారం ఆయననల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి సమీక్షించారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారునికి అందుతున్నది లేనిది తెలుసుకోవడంతోపాటు, అలాగే వివిధ పథకాల అమలులో ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలను తెలుసుకునేందుకు 99 రోజులపాటు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ పథకాల ఫలితాలు లబ్ధిదారుల కందాలంటే అన్ని పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, అప్పుడే లబ్ధిదారులకు సరైన విధంగా లబ్ధి చేకూరుతుందన్నారు. విద్య వైద్యం, ఆరోగ్యం తదితర రంగాలలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడం, లబ్ధిదారుల నుండి సమస్యలను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయడం, ప్రభుత్వ పథకాల పై ప్రజల కు అవగాహన కల్పించడం వంటివి అధికారులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నల్గొండ జిల్లాలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రమ పద్ధతిలో విజయవంతంగా నిర్వహించడం పట్ల ఆయన జిల్లా కలెక్టర్ తో పాటు, అధికారులందరినీ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే వరవడిని కొనసాగించాలని, ఎట్టి పరిస్థితులలో లబ్ధిదారున్ని మర్చిపోకూడదని చెప్పారు. అందుబాటులో ఉన్న వనరులతో ప్రజలకు మేలు చేసేందుకు కృషి చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు రొటీన్ పనులపై కాకుండా అదే పనిని ఇతర ప్రాంతాలలో ఎలా చేస్తున్నారో అధ్యయనం చేసుకొని సాధ్యమైనంత ఎక్కువ లాభాన్ని ప్రజలకు చేకూర్చేందుకు కృషి చేయాలని, ఇందుకుగాను వినూత్నంగా ఆలోచన చేయాలని తెలిపారు. ఇందుకు సమర్థవంతమైన షెడ్యూల్ను, ప్రణాళికను రూపొందించుకోవాలని, అప్పుడే ఆశావాద ఫలితాలు వస్తాయని చెప్పారు. పథకాల అమలులో వివిధ శాఖలు సమ్మిళితంతో అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్య, వైద్యం ఆరోగ్యం సంక్షేమ కార్యక్రమాలు అమలులో జిల్లాలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాల పట్ల అభినందిస్తూ నిధులు లేకున్నప్పటికీ సమర్థవంతమైన కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. అధికారులు ఆర్థిక విషయాలు పట్ల పూర్తి అప్రమత్తంగా ఉంటూ పథకాలను అమలు చేయాలని, చిన్న చిన్న మరమ్మతులు వంటి వాటికి జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ద్వారా డిఎంఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధులను వినియోగించుకోవాలని, పాఠశాలలు, హాస్టల్లలో మరమతులతో పాటు, విద్యార్థులు దోమలు బారిన పడకుండా మస్కిటో నెట్లు, డోర్లు, చిన్నచిన్న మరమ్మతులన్నీ చేపట్టాలని సూచించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నల్గొండ జిల్లాలో 99 రోజులపాటు ఆయా అంశాల వారిగా చేపట్టిన కార్యక్రమాలను ప్రత్యేక అధికారికి వివరించారు. అనంతరం ఆయా శాఖలకు సంబంధించి చేపట్టిన కార్యక్రమాలను జిల్లా శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక అధికారికి వివరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకున్న ప్రత్యేక అధికారి కి జిల్లా కలెక్టర్ తో పాటు, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, ఇతర అధికారులు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రత్యేక అధికారి తిలకించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ప్రణాళిక శాఖ డైరెక్టర్ షేక్ మీరా, ట్రైన్ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, సిపిఓ శ్రీనివాస్ నాయక్, జిల్లా అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# ఓటరు జాబితా ప్రక్షాళనతో ప్రజాస్వామ్యానికి బలం

**నేటి నుండి ఎస్ ఐ ఆర్ పరిశీలన ప్రారంభం**

**మునగాల జూన్ 24 ప్రజా జ్యోతి :**
ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు సక్రమంగా ఉండేలా చూసేందుకు ఎన్నికల కమిషన్ చేపట్టే ప్రత్యేక ప్రక్రియే ఎస్ఐఆర్. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే కీలక చర్యగా చెప్పవచ్18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్ల పేర్లు జాబితాలో చేర్చే అవకాశం కలుగుతుంది. దీంతో మొదటిసారి ఓటు వేయబోయే యువత తమ హక్కును వినియోగించుకోగలుగుతారు.ఓటరు జాబితాలో పేరు, చిరునామా, వయస్సు లేదా ఇతర వివరాల్లో పొరపాట్లు ఉంటే వాటిని సరిచేసుకునే అవకాశం లభిస్తుంది. దీంతో పోలింగ్ రోజు ఇబ్బందులు తగ్గుతాయి. ఒకే వ్యక్తి పేరు రెండు చోట్ల ఉండటం లేదా అర్హత లేని పేర్లు జాబితాలో ఉండటం వంటి సమస్యలు తొలగించబడతాయి. దీంతో ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా,మరణించిన వారి పేర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి పేర్లు జాబితా నుంచి తొలగించబడతాయి. ఫలితంగా నిజమైన ఓటర్ల సంఖ్య స్పష్టంగా తెలుస్తుంది.ఉండటం వల్ల ఎన్నికల ఫలితాలపై ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతుంది. అక్రమాలు, అనుమానాలకు తావు తగ్గుతుంది.ఓటరు జాబితాలు స్థానిక జనాభా అంచనాలకు కూడా పరోక్షంగా ఉపయోగపడతాయి. దీంతో ప్రజాప్రతినిధులు, అధికారులు తమ ప్రాంత అవసరాలను మెరుగ్గా అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది.ప్రజలు తప్పనిసరిగా చేయాల్సిందితమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవాలి.పేరు లేకపోతే వెంటనే నమోదు చేసుకోవాలి.వివరాల్లో తప్పులు ఉంటే సరిచేయించుకోవాలి.
ఇంటింటి ధ్రువీకరణ సమయంలో సరైన సమాచారం అందించాలి.
మొత్తంగా ఎస్ఐఆర్ వల్ల ఓటరు జాబితా మరింత ఖచ్చితంగా మారి, ప్రతి అర్హుడికి ఓటు హక్కు సక్రమంగా అందే అవకాశం పెరుగుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడమే దీని ప్రధాన ఉద్దేశ్యం.

# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చాం

**అందుకే ప్రజలతో ముఖాముఖిలో దరఖాస్తులు రావట్లేదు**



**హైదరాబాద్, జూన్ 24**
'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమంలో రేషన్ కార్డుల కోసం ఒక్క దరఖాస్తూ రాలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తమ ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇచ్చిందని, అందువల్లే రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు రావట్లేదని పేర్కొన్నారు. కొత్త పెన్షన్లు, భూ సమస్యలపైనే దరఖాస్తులు వస్తున్నాయని చెప్పారు. గాంధీభవన్‌లో బుధవారం నిర్వహించిన 'ప్రజలతో ముఖాముఖి'లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని, ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా 2 లక్షల పెన్షన్లను మంజూరు చేసిందని, వీటికి సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక త్వరలోనే జరుగుతుందని వెల్లడించారు. హైదరాబాద్‌లో కొత్తగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణ కోటా మేరకు ఎరువులు, ముఖ్యంగా యూరియాను సరఫరా చేసే బాధ్యత కేంద్రానిదేనని, రాష్ట్రంలోని బీజేపీ నాయకత్వం ఆ దిశగా ఒత్తిడి తెస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. కోటా మేరకు ఎరువులు సరఫరా చేయకుంటే బీజేపీ నేతల ఇళ్ల ఎదుట ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**ష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి, ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్**

**నల్గొండ జూన్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి ):** ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి, ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై సమీక్ష నిమిత్తం బుధవారం జిల్లాకు వచ్చిన ఆయన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను ఆయన తనిఖీ చేసి ఆసుపత్రిలో ఉన్న వైద్య సదుపాయాలు, సౌకర్యాలను పరిశీలించారు. అంతేకాక ఆయా వార్డులలో రోగులతో మాట్లాడారు. ఈ- ఔషది మెడిసిన్, టీ- హబ్ డయాగ్నస్టిక్, రేడియాలజీ, మేల్ సర్జికల్ వార్డ్, ఐ సి యు, సి టి స్కాన్ తదితర విభాగాలను ఆయన తనిఖీ చేసి ఆయా విభాగాల వారీగా ఆయా యంత్రాల పనితీరు, అలాగే వైద్య సేవలు పొందుతున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ను కూడా తనిఖీ చేసి మందుల సరఫరా, నిలువ, రోగులకు మందులను ఇస్తున్న విధానాన్ని రికార్డుల ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ 99 రోజుల కార్యచరణ ప్రణాళిక సమీక్ష నిమిత్తం జిల్లాకు రావడం జరిగిందని, తాను టీజీ ఎంఎస్ ఐ డి సి మేనేజింగ్ డైరెక్టర్ గా పని చేస్తున్నందున వివిధ ఆస్పత్రుల్లో వైద్య సదుపాయాలు, వైద్య పరికరాలు, మందుల సరఫరాను పరిశీలిస్తునట్లు తెలిపారు .దీని వల్ల ఆస్పత్రి ద్వారా అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలను తెలుసుకొని ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు ఎలాంటి వైద్య పరికరాలు అవసరం ఉందో గుర్తించి సరఫరా చేసేందుకు






వీలవుతుందని తెలిపారు.
అంతేకాక పేషెంట్ హెల్త్ కేర్ పై కూడా రోగులతో మాట్లాడి వివరాలను కనుక్కోవడం జరిగిందని, వివరాలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఎంఆర్ఐ స్కానింగ్ కావాలని డాక్టర్లు కోరడం జరిగిందని, సిటీ స్కానింగ్ రిపేర్ అవసరం ఉందని తన దృష్టికి తీసుకువచ్చారని, జిల్లా కలెక్టర్ తో నివేదిక తెప్పించుకున్న అనంతరం వీటన్నిటిపై తగు చర్య తీసుకుంటామని ఆయన వెల్లడించారు. అనంతరం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి రికార్డులను, ఓపి, ఇతర వివరాలను మాన్యం చెల్క యుపి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫిరథౌసి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ- ఆరోగ్యం, హెచ్ఎంఎస్, ఈ- ఔషధ తదితర కార్యక్రమాల ద్వారా రోగులకు అందిస్తున్న మందుల వివరాలను, డేటా ఎంట్రీ తదితర వివరాలను మెడికల్ ఆఫీసర్ తో పాటు, ఫార్మసిస్టుతో అడిగి తెలుసుకున్నారు. పై మూడింటి ద్వారా అందుతున్న వివిధ సేవలు సౌకర్యాలను పై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేక అధికారి వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాహుల్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి డాక్టర్ నగేష్, తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుల నియామకం

**-ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుంది-పార్టీ బలోపేతానికి సీనియర్ల సలహాలు తీసుకోవాలి**

**-ఓట్ల సవరణపై ప్రజలకు అవగాహన కల్పించాలి-ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత**



**నల్గొండ జూన్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి ):** కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుల నియామక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. నకిరేకల్ మండల అధ్యక్షులుగా గాదగోని కొండయ్య, టౌన్ అధ్యక్షులుగా లింగాల వెంకన్న, కేతేపల్లి మండల అధ్యక్షులుగా ఎడ్ల ప్రవీణ్, కట్టంగూర్ మండల అధ్యక్షులుగా సుంకరబోయిన వెంకన్న, నార్కట్‌పల్లి మండల అధ్యక్షులుగా గాయం శ్యామ్ సుందర్ రెడ్డి, చిట్యాల మండల అధ్యక్షులుగా జడల చిన్న మల్లయ్య, చిట్యాల టౌన్ అధ్యక్షులుగా ఎద్దులపూరి కృష్ణ ని నియమించటం జరిగింది. ఈ నియామక పత్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు తీసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి మండలం, ప్రతి పట్టణంలో పార్టీ సమావేశాలు నిర్వహించి కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఓట్ల సవరణ కార్యక్రమం జరుగుతోందని, ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. "ఓటు అనేది ప్రజల మౌలిక హక్కు" అని పేర్కొంటూ, పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే కార్యకర్తలను తప్పకుండా గుర్తించి ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో చెరువులు, కుంటలపై వేలాది అక్రమ నిర్మాణాలు జరిగాయని ఆరోపిస్తూ, ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు.



## 'సర్'ను నిర్లక్ష్యం చేస్తే సీటు గల్లంతే

**హైదరాబాద్, జూన్ 24**

రాష్ట్రంలో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్-సర్) ప్రక్రియ పట్ల అవగాహన సదస్సుల నిర్వహణ, దీనికి సంబంధించి పార్టీ ఆదేశాల అమల్లో నిర్లక్ష్యంగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి క్లాస్ తీసుకున్నారు. పది రోజులు సమయమిచ్చి చూస్తానని, అయినా మార్పు రాకపోతే ఆయా నియోజకవర్గాలకు కొత్త ఇన్‌చార్జ్‌లను నియమిస్తామన్నారు. నిర్లక్ష్యంగా ఉన్నందుకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కూడా ఇచ్చే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. పని చేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోబోమని.. ఏ స్థాయిలో ఉన్నవారైనా పార్టీ ఆదేశాలను పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. గురువారం నుంచి సర్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం ఉదయం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో సీఎం జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌లు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు సర్ ప్రక్రియ చాలా సీరియస్ అంశమని, దీని పట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అయితే కొందరు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా సర్‌పై అవగాహన సదస్సుల నిర్వహణ విషయంలో ప్రతిపక్ష పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్‌ల కంటే కూడా వెనుకబడ్డామని చెప్పారు. ఓట్లు తీసేసే బీజేపీ.. అవగాహన సదస్సుల విషయంలో ఉరుకులు పెడుతుంటే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ వెనుకపడటమేంటని పార్టీ నేతలను నిలదీశారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు ఎక్కడెక్కడ అవగాహన సదస్సులు చురుకుగా నిర్వహిస్తున్నాయో.. కాంగ్రెస్ నాయకులు ఏయే నియోజకవర్గాల్లో వెనుకపడ్డారో.. చదవి వినిపించారు. పార్టీ ఉనికే లేని భద్రాచలం వంటి నియోజకవర్గంలో బీజేపీ అవగాహన సదస్సులు పెడుతుంటే.. కాంగ్రెస్ బలంగా ఉన్న సూర్యాపేట వంటి నియోజకవర్గాల్లో కూడా ఒక్క సదస్సు నిర్వహించకుంటే ఎలా అని నిలదీశారు. ఏ నియోజకవర్గంలో ఏ ఇన్‌చార్జ్ ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించారన్నది జిల్లాల వారీగా నివేదిక తన దగ్గర ఉందని చెప్పారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం







**- రేణుక ఎల్లమ్మ అమ్మవారి కల్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ జూన్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి):** బుధవారం మంత్రి నల్గొండ జిల్లా, కనగల్ మండలం, ధరేవేశిపురం లో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కల్యాణోత్సవం సందర్భంగా దేవాలయం నుండి కల్యాణ మండపం వరకు మంత్రి మేళతాళాలతో ఊరేగింపు గా పట్టు వస్త్రాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జమదగ్ని మహర్షి వారి దివ్య కల్యాణ మహోత్సవంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని, జిల్లా, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని మంత్రి కోరారు. దరవేశిపురం రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, ఆలయ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఈవో నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

